శనివారం 14 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వరద బాధితులకు
**పలువురి విరాళం**
- దాతలను అభినందించిన సీఎం
7

వరద బాధితులకు అండగా... మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు
6

## ఏచూరికి సీఎం చంద్రబాబు నివాళి



ఢిల్లీ(చైతన్యరథం): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతిక కాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లిన ఆయన అక్కడ నుంచి వసంత్‌కుంజ్ ప్రాంతంలో ఏచూరి నివాసానికి చేరుకుని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం నేత బృందా కారత్,ఏచూరి కుటుంబసభ్యులతో ఏచూరితో తనకున్నఅనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.గొప్ప రచయిత, రాజకీయవేత్త, ఆదర్శప్రాయుడు, అజాతశత్రువు మన తెలుగువాడు సీతారాం ఏచూరి మృతిచెందడం ఎంతో బాధ కలిగిస్తుందని సంతాపం వ్యక్తం చేశారు.



# వేగంగా.. న్యాయంగా!!

- క్లెయిమ్‌ల పరిష్కారంపై సీఎం చంద్రబాబు పిలుపు
- మానవతా కోణంలోనూ బాధితులకు సహకారం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సినంతా చేస్తున్నాయి
- ఇన్సూరెన్స్, బ్యాంకులూ అదేవిధమైన సేవలివ్వండి
- సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి
- ఏడు రోజుల్లో క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తికావాలి
- చివరి మైలు వరకూ న్యాయం చేయండి..
- ఇన్సూరెన్స్, బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష

2 లో



## పక్కాగా.. నష్టాల గణన

- ప్రతి బాధితునికీ ప్రభుత్వ సాయం..
- పరిహారంపై శాస్త్రీయంగా జాబితా
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష
- 17న సాయం అందజేతకు ఏర్పాట్లు



## రోడ్ల పనులకు రూ.476 కోట్లు

- మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల
- గుంతలు పూడ్చే పనులకు రూ.290 కోట్లు
- భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు
- వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభం
- ఆర్ అండ్ బి సమీక్షలో సీఎం చంద్రబాబు

2 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



వరదలొస్తే అధికారులతో సమావేశాలు పెట్టాలని, స్పెషల్ ఆఫీసర్‌ను వేయాలని జగను చెబుతుంటే.. పిల్లొచ్చి తల్లిని వెక్కిరించిన సామెత గుర్తుకొస్తుంది. క్రైసిస్ మేనేజ్‌మెంట్‌పై అపార అనుభవున్న చంద్రబాబుకే.. 'వాట్ టు డు.. వాట్ నాట్ టు డు' అని జగన్ పాఠాలు చెప్పడం,, పిచ్చి పరాకాష్టకు చేరడమే!

వరదపైన జలగన్నా
రాసుకొచ్చె భలే స్క్రిప్ట్!
చంద్రన్నకు చెబుతున్నడు..
పాఠాలుగ.. అదే ట్విస్ట్..!?

నిబ్బరంగ వైఎస్ నోట
మహా వరద మాటలు..!
శుభ్రంగా బయటపడెను..
అజ్ఞానపు మూటలు.!!

నీ ప్రజ్ఞలు తెలియనివా?
చూసెగదా.. రాష్ట్రప్రజలు!
తెలివిగానె కూటమికి
ఇచ్చినారు.. ఫలితాలు!!

నేనింత.. నాదింతని
చెప్పుకొనుట ఎందుకులే!
రాష్ట్ర జనం ఒక్కటైన
అన్నప్పుడు మొద్దములే!?

-మహాదేవ

# రక్తమోడిన రహదారి

- చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- 8 మంది మృతి, 30 మందికి గాయాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



9 లో

## నేటితో వరద నష్టం అంచనా పూర్తి



- నీట మునిగిన 53,399 ఇళ్లు
- దెబ్బతిన్న 37 వేల ద్విచక్ర వాహనాలు, 2 వేల కార్లు
- ఇళ్లలో ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులూ పాడయ్యాయి
- మంత్రి నారాయణ వెల్లడి

10

రాష్ట్ర ఆయుష్ విభాగానికి

## భారీగా కేంద్ర నిధులు

- గత ఐదేళ్లలో రాష్ట్రానికి దక్కిన కేంద్ర సాయం కేవలం రూ.38 కోట్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.91 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం హామీ
- నూతన వైద్య కళాశాలల నిర్మాణంలో జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం
- నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలన్నింటినీ పూర్తి చేస్తాం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ



10

గణనాథుడికి మంత్రి లోకేష్

## ప్రత్యేక పూజలు

- మంగళగిరి పట్టణంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న మంత్రి లోకేష్
- ఘనంగా స్వాగతం పలికిన మండప నిర్వాహకులు, కూటమి నేతలు



3 లో

జగ్గయ్యపేటలో

## వైసీపీకి షాక్

- టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర
- పార్టీలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్



- వివరాలు 5 లో..

# పక్కాగా.. నష్టాల గణన

- ప్రతి బాధితునికీ ప్రభుత్వ సాయం..
- పరిహారంపై శాస్త్రీయంగా జాబితా
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష
- 17న సాయం అందజేతకు ఏర్పాట్లు



అమరావతి (చైతన్య రథం): భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిదమవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి.. ప్రతి బాధితుడికి ప్రభుత్వ సాయమందేలా చూడాల్సిన అవసరముందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని... నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వసాయం చేరాలన్నారు. సహాయక చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని.. పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచనచేసి జాబితా రూపొందించాలని సీఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే.... 17న బాధితులకు సాయం అందిద్దామని సీఎం పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితోపాటు.. మొదటి ఫ్లోర్‌లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఫ్లోర్‌నుంచి ఆపైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకూ పరిహారమిచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తైన తరువాత ఆర్థికసాయంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ.2,13,456 ఇళ్లు నీటమునిగినట్టు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకు 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు దెబ్బతిన్నాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికీ పరిహారం అందిచనున్నారు. ఎన్యూమరేషన్‌లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి నారాయణ, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ల పనులకు రూ.476 కోట్లు



- మరమ్మతులకు రూ.186 కోట్లు విడుదల
- గుంతలు పూడ్చే పనులకు రూ.290 కోట్లు
- భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు
- వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభం
- ఆర్వోబీల భూసేకరణకూ నిధులు..
- ఆర్ అండ్ బి సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్య రథం): భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు రూ.186కోట్లు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే విధంగా రహదారుల్లో ప్రధాన సమస్యగా వున్న పాత్ హొల్స్ పూడ్చేందుకు మరో రూ.290కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభించాలని సీఎం అధికారులకు ఆదేశాలిచ్చారు. అదే విధంగా ఆర్వోబీల పూర్తికి భూసేకరణ కోసం అవసరమైన రూ.42కోట్ల నిధుల విడుదలకూ అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో రూ.65వేల కోట్లతో జరుగుతున్న నేషనల్ హైవే పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఎంత పని పూర్తి చేయగలమనేది మదింపు చేసుకుని.. టార్గెట్ పెట్టుకుని పనులు పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి, వివిధ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి బీసి జనార్ధన్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలు, వరదలతో రోడ్ నెట్ వర్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంవల్ల అసలే అంతంత మాత్రంగావున్న రోడ్ల దుస్థితి మరింత దారుణంగా తయారైందని వ్యాఖ్యానించారు. వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 4,565కి.మీ రోడ్లలో మరమ్మతు పనులు చేసేందుకు రూ.186 కోట్లు, వివిధ జిల్లాల్లో గుంతలు పూడ్చడం కోసం రూ.290 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. డ్రోన్, లైడార్ సాంకేతిక సహాయంతో దెబ్బతిన్న రహదారుల నష్టాన్ని అంచనా వేసి పనుల చేపట్టాలని ఆదేశించారు. సేతుబంధన్ ప్రాజెక్టు ద్వారా నిర్మిస్తున్న ఆర్వోబీల భూసేకరణ కోసం పెండింగ్‌లోవున్న రూ.42కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఆ పనులు వెంటనే పూర్తి చెయ్యాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సేతుబంధన్, గతిశక్తి వంటి పథకాల ద్వారా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ఆర్వోబీలను త్వరగాచేపట్టి పూర్తి చెయ్యాలన్నారు. జాతీయ రహదారుల కాంట్రాక్టర్లు కొందరు సక్రమంగా పని చేయడం లేదని,పనితీరు మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం చర్యలకు వెనుకాడవద్దని హెచ్చరించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్, వైజాగ్‌నుండి మూలాపేట, విజయవాద తూర్పు బైపాస్, విజయవాద - హైదరాబాద్, హైదరాబాద్ -బెంగుళూరు హైవేల విస్తరణ, హైదరాబాద్ నుండి అమరావతి వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ కారిడార్‌కు సంబంధించి ప్రణాళికలు నేషనల్ హైవే అథారిటీ ద్వారా చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# వేగంగా.. న్యాయంగా!!

- క్లెయిమ్‌ల పరిష్కారంపై సీఎం చంద్రబాబు పిలుపు
- మానవతా కోణంలోనూ బాధితులకు సహకారం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సినంతా చేస్తున్నాయి
- ఇన్సూరెన్స్, బ్యాంకులూ అదేవిధమైన సేవలివ్వండి
- సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి
- ఏడు రోజుల్లో క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తికావాలి
- చివరి మైలు వరకూ న్యాయం చేయండి..
- ఇన్సూరెన్స్, బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష



విజయవాడ (చైతన్య రథం): గతంలో ఎన్నడూ లేనంతగా విజయవాడను వరద ముంచెత్తిన నేపథ్యంలో.. బాధిత ప్రజలకు మానవతాకోణాన్నీ దృష్టిలో పెట్టుకుని క్లెయిముల పరిష్కారంలో సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశమందిరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్లు, ఇన్స్యూరెన్స్ కంపెనీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్,ముఖ్య కార్యదర్శి (ప్లానింగ్) పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా జి.సృజన తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో వరద నష్టాల క్లెయిమ్‌ల పరిష్కారం, రుణాల రీషెడ్యూలింగ్, రీ స్ట్రక్చర్, మారటోరియం, కొత్త రుణాల మంజూరు, ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతు తదితరాలపై చర్చించారు. సమావేశంలో ఇన్స్యూరెన్స్ కంపెనీలు, బ్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వస్తు కంపెనీల ప్రతినిధులు, అర్బన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో ఎన్నడూ లేనివిధంగా విజయవాడకు వరదముంపు ఎదురైంది. సంక్షోభ స్థితిలో ఉన్నవారికి మానవతా కోణంలో సహాయ సహకారాలు అందించాల్సిన అవసర ముందని చంద్రబాబు సూచించారు. 'వినూత్న ఆలోచనలతో ప్రజలకు సహాయ సహకారాలు అందించాం. 110కి పైగా ఫైర్ ఇంజిన్లతో గృహాలు, రహదారులను శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించాం. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్‌మెంట్స్ జరిగేలా చూడాలి' అని చంద్రబాబు సూచించారు. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సినంతా చేస్తున్నాయి.ఇదేవిధంగా ఇన్స్యూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు నిబద్ధతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. వాహనాలు, గృహాలు, వ్యాపార వాణిజ్య ఆస్తుల నష్టాలకు సంబంధించి జరిగిన నష్టాలపై వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైనవిధంగా అసెస్ చేసి.. ఆమేరకు పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలి. మొత్తంమీద పదిరోజుల్లో ప్రక్రియ పూర్తిచేసేందుకు కృషిచేయాలని సూచించారు.

అలాగే..ప్రజలకు భరోసా కల్పించేలా, సంస్థ విశ్వసనీయత పెరిగేలా బాధిత ప్రజలకు సేవలందించాలన్నారు. మానవతా కోణంలోనూ సాయపడాలన్న దృక్పథంతో పనిచేయాలని, సంక్షోభంలో వున్న ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తమవంతు సహకారం అందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. క్లెయిమ్‌ల పరిష్కారంలో వేగంతోపాటు మానవతతో పూర్తిన్యాయం అందించడం ముఖ్యమని అంటూనే.. ఫాస్ట్‌తోపాటు ఫెయిర్‌నెస్ ఉండాలన్నారు.నష్ట గణన మదింపు సరైన విధంగా జరిగేలా చూడాలని సూచించారు.బాధితులు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేసేలా సేవలందించడం ప్రధానమని, సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్, ఫోన్ కాల్స్ ఇలా వివిధ మార్గాల ద్వారా డేటా తెప్పించుకుంటానని చంద్రబాబు చెప్పారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదని అంటూనే... చివరి మైలు వరకూ న్యాయం అందాలన్నారు. సర్వేను వేగవంతం చేయాలని, అవసరమైతే ఫీల్డ్ సర్వేయర్లను పెంచుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఫోర్స్‌డ్ సెటిల్‌మెంట్స్ జరక్కూడదని సూచిస్తూనే.. ఒకవేళ క్లెయిమ్‌ల పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వపరంగా తగిన చర్యలకు ముందుకెళ్తామని హెచ్చరించారు.

ప్రో యాక్టివ్‌గా బ్యాంకులు వరద ప్రభావిత ప్రజలకు సేవలందించాలని ఈ సందర్భంగా చంద్రబాబు పిలుపునిచ్చారు.రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కచ్చితత్వంతో అమలుచేయాలని, కొల్లేటరల్ సెక్యూరిటీవంటి నిబంధనలు లేకుండా చూడాలన్నారు. వడ్డీ విషయంలో అదనపు భారమనేది లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. కొత్తగా నీడ్ బేస్డ్ లోన్స్(అవసరం ఆధారిత రుణాలు)ను బాధితులకు అందించాలని బ్యాంకర్లకు సూచించారు.

ఇక, పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని చంద్రబాబు హితవుపలికారు. 100శాతం లేబర్ ఛార్జీల్లో, 50 శాతం వరకు స్పేర్‌పార్ట్స్‌లో రాయితీ కల్పిస్తూ సేవలందించాలన్నారు. ఇప్పుడు మీరు స్పందించే తీరే కష్టమర్లలో విశ్వసనీయతను పెంపొందిస్తుందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మార్కెట్లో బ్రాండ్ నిలబడుతుందన్నారు. అవసరం మేరకు టెక్నీషియన్లను పెంచుకోవాలని, హైదరాబాద్, చెన్నైనుంచి కూడా వనరులను సమీకరించుకోవాలని సూచించారు. కష్టకాలంలో అన్ని మార్గాలద్వారా బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరముందని, ఈ విషయం గుర్తుంచుకుని మానవతా దృక్పథంతో మెలగాలని కోరారు. ఐదు రోజుల్లోగా వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించేలా కంపెనీల సేవా కేంద్రాలు కృషిచేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# గణనాథుడికి మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు

- మంగళగిరి పట్టణంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న మంత్రి లోకేష్
- ఘనంగా స్వాగతం పలికిన మండప నిర్వాహకులు, కూటమి నేతలు



మంగళగిరి(చైతన్యరథం): గణేశుడి నవరాత్రి మహోత్సవాలను రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుంటున్నారు. వాడవాడల్లో గణనాథుడి మండపాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళగిరి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. మండపాల్లో వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు మండప నిర్వాహకులు, కూటమి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. మంగళగిరి పట్టణం మెయిన్ బజార్‌లో ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాన్ని మంత్రి దర్శించుకున్నారు. రూ.2.3 కోట్ల విలువైన నోట్లతో అలంకరించిన గణేశుడికి లోకేష్ పూజలు నిర్వహించారు. గణలక్ష్మి, గణనాథుడికి తొలి హారతి ఇచ్చారు. అనంతరం సీతారామ కోవెలలో ఛత్రపతి శివాజీ యూత్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపాన్ని దర్శించుకున్నారు. సత్తెనపల్లి సుబ్బయ్య సెంటర్, జీఆర్ స్కూల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చేనేత వినాయకుడి విగ్రహం, 25వ వార్డు, తాడేపల్లి బైపాస్ నారా లోకేష్ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాలను మంత్రి లోకేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం వారితో కలిసి మంత్రి లోకేష్ ఫోటోలు దిగారు.













చైతన్యరథం

# వినాయకుడి పూజలో మంత్రి లోకేష్



విద్య,
ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల
మంత్రి నారా లోకేష్ శుక్రవారం రాత్రి
మంగళగిరిలో వివిధ మండపాల్లో
కొలువుతీరిన వినాయక విగ్రహాలను
దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆయనకు మండప నిర్వాహకులు,
కూటమి నేతలు ఘనంగా స్వాగతం
పలికారు.















చైతన్యరథం

# జగ్గయ్యపేటలో వైసీపీకి షాక్

- టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర
- పార్టీలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): వైసీపీ సిద్ధాంతాలు, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి విధ్వంసక విధానాలు నచ్చక పలువురు ఆ పార్టీని వీడుతున్నారు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో వైసీపీకి షాక్ తగిలింది. జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆయన తండ్రి రంగాపురం నర్సింహారావు.. మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారితో పాటు 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ దంపతులు, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, కుమారుడు కృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్ డి.రమాదేవి దంపతులు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి లోకేష్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, ఆకస్మిక వరదలొచ్చినా ప్రభుత్వ అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచిందన్నారు. వరదలోనూ జగన్ రెడ్డి బురద రాజకీయాలు చేశారని మండిపడ్డారు.





## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రప్పిస్తాం

### - మంత్రి నారా లోకేష్ భరోసా

అమరావతి (చైతన్యరథం): కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న 18 మంది తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇందుకోసం స్పెషల్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నాం. ఈలోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామన్నారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా వెళ్లిన 18 మంది యాత్రికులు కేదార్‌నాథ్ దర్శనం తర్వాత తిరుగుపయనమై ఈ నెల 11 నుంచి అక్కడే చిక్కుకుపోయారు. వీరంతా నిజామాబాద్, విజయనగరం ప్రాంతాలకు చెందినవారు. వర్షాల వల్ల కేదార్‌నాథ్, బద్రీనాథ్ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు నిలిపివేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ సర్వీసులు కూడా నిలిపివేశారు. దీంతో కేదార్‌నాథ్ దర్శనం అనంతరం బద్రీనాథ్ వెళ్లాల్సి ఉన్న యాత్రికులు అక్కడే చిక్కుకుపోయారు. వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా తెలుగు యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు.

## మొదటిసారి కృష్ణా జలాలతో నిండిన గండికోట జలాశయం

- అన్ని రిజర్వాయర్లు, చెరువులు నింపుతాం
- ఉమ్మడి కడప జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు
- ప్రతి రైతుకు, చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టీకరణ



విజయవాడ(చైతన్యరథం): మొదటిసారిగా కడప జిల్లాలోని గండికోట జలాశయాన్ని పూర్తిగా కృష్ణా జలాలతో నింపినట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం రాయలసీమలో వర్షపాతం తక్కువగానే ఉన్నప్పటికీ కృష్ణా నది ఎగువ ప్రాంతం నుండి భారీగా శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహం వచ్చినందున అక్కడికి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండికోట రిజర్వాయర్‌ను 25.5 టీఎంసీలతో నింపినట్లు మంత్రి మండిపల్లి తెలిపారు. జలాశయం నిర్మాణం పూర్తయిన తర్వాత పూర్తి సామర్థ్యం (26.8) కాగా, 25.5 టీఎంసీల మేర నీటిని నిల్వ చేయడం ఇదే తొలిసారి అన్నారు. 2012లో నిర్మాణం పూర్తి చేసుకున్న గండికోట జలాశయంలో 2013 -14 లో కేవలం 3 టీఎంసీల నీరు నిల్వ చేశారన్నారు. నాటి నుండి నేటి వరకు గండికోట దానికి అనుబంధంగా ఉన్న రిజర్వాయర్లు మైలవరం చిత్రావతి, పైడిపాలెం, సర్వసాగర్, వామికొండ జలాశయాలను పెన్నా క్యాచ్‌మెంట్‌తో వచ్చిన నీటి ద్వారా 80శాతం, మిగిలిన 20శాతం కృష్ణాజలాలతో నింపేవారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన సూచనల ద్వారా నిత్యం అధికారులు పర్యవేక్షిస్తున్నందున మొదటిసారి కృష్ణా జలాలతో గండికోట రిజర్వాయర్ నింపామన్నారు. అంతేకాకుండా శ్రీశైలం జలాశయం వరద నీటిని 40 టీఎంసీలు తీసుకోవడం ద్వారా కడప జిల్లాలోని జీఎన్ఎస్ఎస్, తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించిన 9 రిజర్వాయర్లను అక్టోబర్ 30నాటికి కృష్ణా జలాలతో పూర్తిగా నింపుతామన్నారు. అన్ని రిజర్వాయర్ల సామర్థ్యం 72టీఎంసీలు ఉందని, ఇంత పెద్ద ఎత్తున కృష్ణా జలాలను మళ్లించి, నీటిని నింపడం కూడా ఇదే మొదటిసారి అని వెల్లడించారు. అదే విధంగా ప్రభుత్వ సూచనల ప్రకారం కాలువల పూడిక పనులు, రిజర్వాయర్ల గేట్ల పనులు పూర్తి చేశామని, తద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌లో ఉమ్మడి కడప జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామన్నారు. అంతేకాకుండా ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న 150 చెరువులను కూడా నీటితో నింపామని తెలిపారు. ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

### వరద బాధితులకు నిత్యావసర సరుకులు

## పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని సింగ్‌నగర్‌లో పర్యటించారు. ఇటీవలి బుడమేరు వరదలో ముంపునకు గురైన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విఘ్నేశ్‌రెడ్డి పంపిన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయన్నారు. ఇంత విపత్తు సంభవించినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పది రోజులపాటు కలెక్టరేట్‌లో ఉండి.. మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారన్నారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని చెప్పారు. వరద బాధితులకు సాయంగా కందుల విఘ్నేశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.



చైతన్యరథం

# వరద బాధితులకు అండగా...

## మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేశారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ని కలిసి శుక్రవారం పలువురు ప్రముఖులు, వివిధ సంస్థల నిర్వాహకులు విరాళాలు అందజేశారు.

ఉణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ నేతృత్వంలో ప్రజలు, దాతలు, వివిధ సంఘాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.1,63,77,261 (1.63 కోట్లు).

గుంటూరుకు చెందిన సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎండీ, సెక్రటరీ, కరస్పాండెంట్ భీమనాథం భరత్ రెడ్డి, శివ శిరీష రూ.10 లక్షలు.

గుంటూరుకు చెందిన ఆరుషి ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ అధినేత యెండ్లూరి సత్యనారాయణ రూ.లక్ష.

గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ రూ.50వేలు.

విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్(ఏపీపీయూఎస్ఎంఏ) ప్రతినిధులు రూ.10 లక్షలు.

గుంటూరుకు చెందిన పీఎస్ఆర్ ఇన్ ఫ్రా అధినేత బి.శ్రీనివాసరావు రూ.5 లక్షలు.

విజయవాడకు చెందిన మొక్కపాటి సత్యనారాయణ రూ.2,42,764.

కర్నూలుకు చెందిన పి.రాజశేఖర్ రూ.లక్ష.

మంగళగిరికి చెందిన దివి పిచ్చేశ్వరరావు రూ.50వేలు.

కాగా వరద బాధితులకు అండగా నిలిచిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.












చైతన్యరథం

# వరద బాధితులకు పలువురి విరాళం

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్కుల అందజేత - దాతలను అభినందించిన సీఎం

అమరావతి(చైతన్యరథం): వరద విపత్తుతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవడానికి మేముసైతం అంటూ పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి విరాళాలు అందజేస్తున్నారు. సచివాలయంలో శుక్రవారం పలువురు దాతలు సీఎం నారా చంద్రబాబు నాయుడిని కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కులను అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చిన దాతలను సీఎం అభినందించారు. విరాళాలు అందజేసినవారిలో....

1. భాష్యం పేరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున భాష్యం రామకృష్ణ రూ.4 కోట్లు
2. డాక్టర్ పి. సత్యనారాయణ, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ రూ.3 కోట్లు
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.2 కోట్లు
4. బెకామ్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బొల్లినేని కృష్ణమోహన్ రూ.1.25 కోట్లు
5. తులసీ సీడ్స్ ప్రవేటు లిమిటెడ్ అధినేత తులసీ రామచంద్ర ప్రభు రూ. 1 కోటి, అ సంస్థ ఉద్యోగులు ఒక రోజు వేతనం విరాళంగా ఇచ్చిన మరో రూ.5 లక్షలా 43 వేలు
6. మాజీ ఎంపీ, టీడీపీ నేత కంభంపాటి రామ్మోహన్ రావు రూ.50 లక్షలు
7. ఎన్.జి.రంగా యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్, రిటైర్డ్ ఉద్యోగులు రూ.50 లక్షలు
8. కె.వి.ఎల్పీ.రాజు-డైరెక్టర్, ఏ.ఎన్.వీరారెడ్డి-ప్రెసిడెంట్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు.
9. ఏఎస్ఎన్ ప్రసాద్, ఛైర్మన్-సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రూ.32 లక్షల 49 వేలు
10. ఎస్.ప్రసాద రాజు, ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ అండ్ ప్రసాద్ కన్‌స్ట్రక్షన్స్ రూ.25 లక్షలు
11. తణుకు మాజీ ఎమ్మెల్యే వైటి రాజా కుమారుడు యలమర్తి అవినాష్ రూ.20 లక్షలు
12. జయలక్ష్మీ ఫెర్టిలైజర్స్ రూ.20 లక్షలు
13. సిరి సీడ్స్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ అరిమిల్లి వివేకానంద రూ.10 లక్షలు
14. చుండూరి మధుసూదన్ రావ్ రూ.10 లక్షలు
15. శ్రీకాంత్, శ్రీకాంత్ ఫ్లోర్ ఇండస్ట్రీస్ రూ.5లక్షలు
16. కె. సాయి రోహిత్, రామచంద్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఏలూరు రూ.5 లక్షలు
17. మీ సేవా ప్రతినిధులు రూ.5 లక్షలు
18. వెంకటరెడ్డి, ఎక్స్ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.3 లక్షల 30 వేలు.
19. పి.రోసీ సిరీష్, డాక్టర్ శివప్రసాద్ హార్ట్ క్లినిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 3 లక్షలు
20. కనదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్ రూ.3 లక్షలు
21. సీపీఎం మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి- 3 బంగారు గాజులు
22. టీ.ఎం.బీ.బుచ్చిరాజు, అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ రూ.2లక్షలు
23. ఉగ్గిరాల సీతారామయ్య, ఏటుకూరు మాజీ సర్పంచి రూ.2 లక్షలు
24. ఎస్. లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు
25. డి. దశరథ రామానాయుడు రూ.1లక్షా 23వేలు
26. ఆర్. నరసింహా రెడ్డి రూ.1లక్షా 20 వేలు
27. తెనాలి వాకర్స్ క్లబ్ రూ.1 లక్షా 15 వేలు
28. బీవీ రామకృష్ణ అండ్ స్కూల్ చిల్డ్రెన్, నలందా స్కూలు రూ.1 లక్ష (రాజోలు)
29. ఎం.సరిత రూ.1లక్ష
30. పి. రామమూర్తి రెడ్డి రూ.1 లక్ష
31. ఎం. సుబ్బరాయుడు రూ.1 లక్ష
32. కె. శ్రీనివాస్,వెర్సిటీ సేఫ్టీ సొల్యూషన్స్ రూ.1లక్ష
33. కోనేరు చైతన్యకృష్ణ రూ.1 లక్ష
34. కేపీఆర్ రాజేశ్వరి రూ.1 లక్షా 11వేలు.
35. గుంటూరు జిల్లా ల్యాబ్ ఎక్స్ రే ఓనర్స్ అసోసియేషన్ రూ.లక్ష
36. కె. బాల సాయికృష్ణ రూ.50 వేలు
37. అక్కెన వేణుగోపాల్ రావ్, ప్రెసిడెంట్, హై కోర్టు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఉద్యోగుల ఒక రోజు వేతనం నుంచి బేసిక్ పే విరాళం)
38. డి.హెచ్. రవీంద్ర రాజు, ఏపీ వీఆర్వోస్ అసోసియేషన్ (ఉద్యోగుల ఒక రోజు వేతనం నుంచి బేసిక్ పే విరాళం)


భాష్యం పేరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున భాష్యం రామకృష్ణ రూ.4 కోట్లు


డాక్టర్ పి.సత్యనారాయణ, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ రూ.3 కోట్లు


బెకామ్ ఇంజనీరింగ్ అధినేత బొల్లినేని కృష్ణ మోహన్ రూ.1.25 కోట్లు


రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.2 కోట్లు


తులసీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత తులసీ రామచంద్ర ప్రభు రూ.కోటి


కె.వి.ఎల్పీ.రాజు-డైరెక్టర్, ఏ.ఎన్.వీరారెడ్డి-ప్రెసిడెంట్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు.


ఎన్.జి.రంగా యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్, రిటైర్డ్ ఉద్యోగులు రూ.50 లక్షలు


మాజీ ఎంపీ, టీడీపీ నేత కంభంపాటి రామ్మోహన్‌రావు రూ.50 లక్షలు


ఎస్.ప్రసాద రాజు, ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ & ప్రసాద్ కన్ స్ట్రక్షన్స్ రూ.25 లక్షలు


మీ సేవా ప్రతినిధులు రూ.5 లక్షలు


తులసీ సీడ్స్ ఉద్యోగులు ఒక రోజు వేతన విరాళం రూ.5లక్షలా 43 వేలు


తణుకు మాజీ ఎమ్మెల్యే వైటి రాజా కుమారుడు యలమర్తి అవినాష్ రూ.20 లక్షలు


సిరి సీడ్స్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ అరిమిల్లి వివేకానంద రూ.10 లక్షలు


బీవీ రామకృష్ణ అండ్ స్కూల్ చిల్డ్రెన్, నలందా స్కూలు, రాజోలు రూ.1 లక్ష


మాజీ ఎమ్మెల్యే పుత్తంబాక భారతి - 3 గాజుల విరాళం


ఏఎస్ఎన్ ప్రసాద్, ఛైర్మన్-సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రూ.32 లక్షల 49 వేలు

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్కులు అందజేత

## - దాతలను అభినందించిన సీఎం





















- చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- 8 మంది మృతి, 30 మందికి గాయాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

# రక్తమోడిన రహదారి



అమరావతి,బంగారుపాళ్యం(చైతన్యరథం): చిత్తూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. మరో 30 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్ రోడ్డులో బస్సు, లారీ ఢీ కొన్న ఘటనలో ఎనిమిది మంది ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును పలమనేరు వైపు నుంచి ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన చేసుకుంది. ఘాట్ రోడ్డులో మితిమీరిన వేగంతో వస్తున్న లారీ అదుపు తప్పి పక్క రోడ్డులో ఎదురుగా వస్తున్న బస్సు పైకి దూసుకెళ్లింది. ఘటనలో ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు ఎనిమిది మంది మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు... రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్ గ్రేషియాను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## మెరుగైన వైద్యం అందించాలి: సీఎం చంద్రబాబు



చిత్తూరు జిల్లా మొగలి ఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆరా తీసిన సీఎం.... సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అని తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ దిగ్భ్రాంతి



మొగలి ఘాట్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ప్రమాద వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలన్నారు.

## తీవ్రంగా కలచివేసింది: మంత్రి లోకేష్



చిత్తూరు జిల్లా మొగిలి ఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రవాణాశాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి అచ్చెన్న సంతాపం



చిత్తూరు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఇంకానా.. జగన్నాటకాలు!?



ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదు. ప్రతిపక్షంలోనైనా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారా? అంటే అదీ లేదు. మెడికల్ కాలేజీల వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం మీద అబద్ధాల సాక్షిలో విషం చిమ్మడం వినా జగన్‌రెడ్డికి మరో పనిలేకుండా పోయిందన్నది కళ్లముందు కనిపిస్తున్న వాస్తవం. గడచిన ఐదేళ్లలో వైద్యరంగాన్ని సర్వనాశనం చేసింది జగన్‌రెడ్డే. సమాజానికి అత్యంత ప్రాధాన్యమైన వైద్య విద్య ప్రమాణాలను నాశిరకానికి దిగజార్చిన చరిత్ర అతనిది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చానంటూ అరచేతిలో వైకుంఠం చూపించి.. వాటి నిర్మాణాలను గాలికొదిలేశాడు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ మోసపూరిత మాటలు చెబుతూ ఆచరణలో వారందరికీ వైద్య విద్యను దూరం చేశాడు. కొత్త మెడికల్ కాలేజీలు వస్తే డాక్టర్ కల నెరవేరుతుందనుకున్న బడుగు, బలహీనవర్గాల ఆశలను చిదిమేశాడు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా సర్కారీ కాలేజీల్లో మెడికల్ సీట్లను అమ్మకానికి పెట్టి ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీలకు తేడా లేకుండా చేసిన ఘనతా జగన్‌రెడ్డే దక్కించుకున్నాడు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లను కన్వీనర్ కోటాలోనే ఇన్నాళ్లూ భర్తీ చేస్తూ వచ్చారు. మెరిట్ ఆధారంగానే విద్యార్థులు ఆయా కాలేజీల్లో సీట్లు పొందేవారు. కానీ జగన్‌రెడ్డి ధనదాహంతో పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేశాడు. వైద్య విద్యను అంగట్లో సరుకులా అమ్ముకున్నాడు. చేసిందంతా చేసి ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వంపై నెపం నెట్టడం జగన్ భ్రష్ట రాజకీయానికి పరాకాష్ఠ. జగన్‌రెడ్డి నాశనం చేసిన విద్యారంగాన్ని, మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తుంటే.. అబద్ధపు ప్రచారాలు, బూటకపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం చేయడం జగన్‌రెడ్డికి బడుగుల వైద్య విద్యపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే ఏపీకి రెండు మెడికల్ కాలేజీలను కేంద్రం మంజూరు చేసిన విషయం జగన్‌రెడ్డికి కనిపించడంలేదా?

రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ప్రైవేటు భాస్వామ్యంలో నిర్వహించేందుకు గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేయమని కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచిస్తే.. అదేదో నేరమన్నట్టు జగన్మోహన్‌రెడ్డి హడావుడి చేస్తున్నాడు. అలాగే తాను ఐదు మెడికల్ కాలేజీలు తెచ్చానని, చంద్రబాబు మాత్రం మరో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభం కాకుండా అడ్డుపడుతున్నారని, ప్రయివేట్‌కు కట్టబెట్టేందుకు సిద్ధపడ్డారని సాక్షిలో తప్పుడు వార్తలు వండుతున్నారు. 2023-24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు అయిష్టంగానే ఓకే చెప్పిన జాతీయ వైద్యమండలి.. ఈసారి ప్రవేశాలను తిరస్కరించింది. పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లో కళాశాలల నిర్మాణాలను పరిశీలించిన బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీలు తెచ్చేస్తున్నామంటూ జగన్‌రెడ్డి ప్రచారార్భాటమైతే చేశారు కానీ కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. వైద్య సిబ్బంది నియామకాలపై దృష్టి పెట్టలేదు. కాంట్రాక్టర్లకు రూ.200 కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతోవారు మధ్యలోనే నిర్మాణాలు వదిలి వెళ్లిపోయారు. ఈ వైఫల్యాలు బయటపడకుండా ఎన్డీయే ప్రభుత్వంపై ఎదురునెపం నెట్టేందుకు యత్నించడం జగన్‌రెడ్డి కుటిలరాజకీయాన్ని తేటతెల్లం చేస్తోంది.

## వైద్య విద్యకు పట్టంగట్టిన ఎన్టీఆర్, చంద్రబాబు

అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడకు హెల్త్ యూనివర్సిటీ తెచ్చారు. అలాగే అమెరికా నుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావును స్వదేశానికి రప్పించి హైదరాబాద్ నిమ్స్‌కు డైరెక్టర్‌ను చేసి ఆ ఆస్పత్రిని తీర్చిదిద్దారు. జిల్లాకో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది చంద్రబాబు. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 22 మెడికల్ కాలేజీలతోపాటు కేంద్రంతో మాట్లాడి మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రన్నదే. 2015లో కేంద్రంనుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చి మంగళగిరిలో 197 ఎకరాల భూమి కేటాయించారు. చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చిన ఎయిమ్స్‌కు కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి రోగులు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. కానీ జగన్‌రెడ్డి అదే ఎయిమ్స్‌కు గుక్కెడు నీరివ్వకపోగా, ఆస్పత్రి రహదారి నిర్మాణం పూర్తికాకుండా ఆటంకాలు సృష్టించాడు. ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరమంటూ దుష్ప్రచారం చేస్తున్నాడు. జగన్‌రెడ్డి భ్రష్టుపట్టించిన వైద్యరంగాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఓవైపు పేదలకు మెరుగైన ఉచితవైద్యాన్ని అందిస్తూ మరోవైపు బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు డాక్టర్ కల నిజం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం అభినందనీయం.

- భారతి సూరపనేని

# ఆళ్లగడ్డలో అతిసారపై స్పందించిన సీఎం చంద్రబాబు

- అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



అమరావతి(చైతన్యరథం): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అతిసారం కారణంగా ముగ్గురు మృతిచెందారన్న సమాచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఘటనపై అధికారులతో మాట్లాడారు. మరణాలు జరిగిన ప్రాంతంలో ప్రజల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయడంతో పాటు....అవసరాన్ని బట్టి ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అతిసారం ప్రబలిన అభ్యుదయ కాలనీలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

# 24 గంటల్లో పాస్‌పోర్టులు అప్పగించండి

- దర్యాప్తునకు సహకరించండి
- జోగి రమేష్, దేవినేని అవినాష్‌కు సుప్రీం ఆదేశం

ఢిల్లీ: వైసీపీ నేతలు జోగి రమేష్, దేవినేని అవినాష్ తమ పాస్‌పోర్ట్‌లను 24 గంటల్లోపు దర్యాప్తు అధికారులకు అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. టీడీపీ కేంద్ర కార్యాలయం, టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో వారిద్ద రూ నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వీరికి ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్‌ను తిరస్కరించటంతో సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. వీరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది.





నింది తులు దర్యాప్తునకు సహకరించకపోతే రక్షణ ఉండదని స్పష్టం చేసింది. వారిద్దరూ 24 గంటల్లో తమ పాస్‌పోర్టులను దర్యాప్తు అధికారులకు అంద జేయాలని ఆదేశించింది. 3 వారాలపాటు వారిపై తదుపరి చర్యలు తీసు కోవద్దని పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. నిందితులు పూర్తి స్థాయిలో విచారణకు సహకరించాలని.. దర్యాప్తు అధికారులు ఎప్పుడు పిలిస్తే అప్పు డు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టలేకపోతున్నామని జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అమానుల్లా ధర్మాసనం తెలుపు తూ విచారణను వాయిదా వేసింది.

# రాష్ట్ర ఆయుష్ విభాగానికి భారీగా కేంద్ర నిధులు



- గత ఐదేళ్లలో రాష్ట్రానికి దక్కిన కేంద్ర సాయం కేవలం రూ.38 కోట్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.91 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం హామీ
- నూతన వైద్య కళాశాలల నిర్మాణంలో జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం
- నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలన్నింటినీ పూర్తి చేస్తాం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ

విజయవాడ(చైతన్యరథం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలో ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మున్నెన్నడూ లేనివిధంగా రూ.90 కోట్ల 84 లక్షల మేర నిధులు అందించడానికి సమ్మతి తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ఆయుష్ విభాగానికి సమాచారం అందినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం వెల్లడించారు. సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ... 2019-24 కాలంలో ఆయుష్ విభాగానికి కేవలం రూ.38 కోట్లు మాత్రమే కేంద్ర నిధులు లభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమ విజ్ఞప్తి మేరకు కేంద్ర సాయాన్ని భారీగా పెంచడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ సంవత్సరం జూలై నెలలో కేంద్ర ఆయుష్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల్ని కలిసి గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆయుష్ కార్యక్రమాలు నిర్లక్ష్యానికి గురైన తీరును వివరించి, వాటి అభివృద్ధికి తగు మేరకు కేంద్ర నిధుల్ని అందించాలని కోరినట్లు మంత్రి తెలిపారు. తమ విజ్ఞప్తిని అంగీకరించినందుకు ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో ఆయుష్ శాఖను బలోపేతం చేసేందుకు, ఆయుష్ వైద్యశాలల్లో మందుల సరఫరాకు, నిర్మాణ దశలో ఆగిపోయిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రుల్ని పూర్తి చేసేందుకు, పాడుబడిన ఆయుష్ డిస్పెన్సరీల పునర్నిర్మాణానికి, వివిధ ఆయుష్ పథకాలకు, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు, ఆసుపత్రులను మెరుగుపర్చేందుకు, ప్రభుత్వ ప్రకృతి వైద్య కళాశాల నిర్మాణానికి, రాష్ట్రంలోని 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పటిష్టం చేసేందుకు కేంద్ర సాయాన్ని కోరినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు.

రాష్ట్రంలోని 90 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్ని ఎన్ఎబిహెచ్ గుర్తింపు కోసం పంపగా, 89 కేంద్రాలకు మంజూరు లభించినట్లు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు ఎక్కువ సంఖ్యలో ఉండగా, మన రాష్ట్రంలో కేవలం ఒక్క ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల మాత్రమే ఉన్నందున మరో కళాశాల నిర్మాణానికి కేంద్ర సాయాన్ని కోరగా, సానుకూల స్పందన లభించినట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు ధర్మవరంలో నూతన ఆయుర్వేద కళాశాలను, దాని అనుబంధ 100 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు యోచిస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రానికి ఆయుర్వేద కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి అదనంగా యూజీ, పీజీ సీట్ల కేటాయింపు కోరగా కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. కేంద్రం హామీ మేరకు విశాఖపట్నంలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి రూ.8.50 కోట్లు, కాకినాడలోని ఆసుపత్రికి రూ.8 కోట్లు, ఆరోగ్య మందిరాలకు రూ.5.75 కోట్లు, ఆయుష్ కళాశాలలకు రూ. 20 కోట్లు కేంద్ర నిధులు లభించనున్నట్లు మంత్రి వివరించారు. సిబ్బంది శిక్షణ కోసం అదనంగా మరో 10 కోట్లు కావాలని కేంద్రాన్ని కోరామన్నారు.

### జగన్‌రెడ్డి నిర్వాకంపై మంత్రి ధ్వజం

ఐదేళ్ల పాలనలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని నానా ఆర్భాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వాస్తవంగా వాటి పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. సొంత నియోజకవర్గమైన పులివెందులలో నెలకొల్పాల్సిన వైద్య కళాశాల పట్ల కూడా చిత్తశుద్ధితో పనిచేయకుండా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకొచ్చిన నెల రోజుల్లోపే జగన్ రెడ్డి అసత్య ఆరోపణలకు దిగజారారని ఆయన మండిపడ్డారు. రూ.8500 కోట్లతో 17 కళాశాలలను నిర్మిస్తామని చెప్పి అధికారంలోనుండి దిగిపోయేనాటికి కేవలం రూ.2125కోట్ల మేరకే(25 శాతం)పనులు పూర్తి చేసినట్లు చూపి అందులోనూ కేవలం రూ.1451 కోట్ల మేరకే(16 శాతం) చెల్లింపులు చేసిన జగన్ రెడ్డికి నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్‌రెడ్డి అధికారం నుండి వైదొలగే నాటికి పులివెందుల వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి 48 శాతం బోధనా సిబ్బంది లోటుతో పాటు 37 శాతం మేరకు ఇతర అనుబంధ బోధనా సిబ్బంది లోటు ఉందని జాతీయ వైద్య మండలి ఎత్తిచూపిందన్నారు. ఈ లోటును నెల రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎలా పూర్తి చేయగలుగుతుందని మంత్రి ప్రశ్నించారు. రెండో దశలో నిర్మించాల్సిన మరో 4 కాలేజీల్లో పరిస్థితి ఇంకా దారుణంగా ఉండడంతో ఈ విద్యాసంవత్సరానికి వాటిల్లో ప్రవేశాలు చేపట్టడం కుదరలేదని... ఈ దుస్థితికి కేవలం జగన్ రెడ్డే బాధ్యుడని మంత్రి స్పష్టం చేశారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 17 ప్రభుత్వ వైద్య కళాశాలలన్నింటినీ తగు విధంగా పూర్తి చేసి విద్యార్థుల ప్రవేశాలు చేసి తీరుతామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మొదటి దశలో చేపట్టిన 5 కళాశాలలు ఇప్పటికే ముందుకు సాగుతున్నాయని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన చేపట్టేందుకు తగు మార్గాలు పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. పీపీపీ మోడల్, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అవకాశాలను మదింపు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కళాశాలలను మూసి వేయడానికి కుట్ర జరుగుతోందన్న దుష్ప్రచారాన్ని మంత్రి సత్యకుమార్ ఖండించారు.

# నేటితో వరద నష్టం అంచనా పూర్తి

- నీట మునిగిన 53,399 ఇళ్లు
- దెబ్బతిన్న 37 వేల ద్విచక్ర వాహనాలు, 2 వేల కార్లు
- ఇళ్లలో ఫర్నిచర్, ఎలక్ట్రానిక్స్ వస్తువులూ పాడయ్యాయి
- మంత్రి నారాయణ వెల్లడి

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ నగరాన్ని ముంచెత్తిన బుడమేరు వరదల్లో వివిధ ప్రాంతాల్లో 53,399 ఇళ్లు నీట మునిగాయని, దాదాపు 37 వేల ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలు, జరిగిన నష్టాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం మీడియాకు మంత్రి నారాయణ వివరించారు. వరదల వల్ల నగరంలోని 32 వార్డులతోపాటు నగరం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కూడా నష్టం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ కేంద్రంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పది రోజుల పాటు వరద పరిస్థితిని స్వయంగా సమీక్షించి, అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి, ఆయన కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారని మంత్రి నారాయణ అన్నారు. వరద నష్టం, పరిహారంపై మంత్రులు, అధికారులతో సబ్ కమిటీ కూడా వేశారన్నారు. ఆ కమిటీ వివిధ అంశాలను సమీక్షిస్తోందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ శనివారం నాటికి పూర్తవుతుందన్నారు. వరదల వల్ల ఎక్కువ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. చాలా మంది ఇళ్లల్లో ఫర్నిచర్ దెబ్బతింది. ఇప్పటికీ 61, 63, 64 వార్డుల్లోని 10 వీధులు, 1500 ఇళ్లు నీట మునిగి ఉన్నాయన్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు బాగా దెబ్బతిన్నాయి. ప్రతి ఇంటిలో వరద నష్టం అంచనా వేశాం. నష్టం అంచనా సమయంలో కొంతమంది ఇళ్లల్లో లేరు. నీళ్లలో మునిగిన ఇళ్ళు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటి వరకు అందిన ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు 36,923 ద్విచక్ర వాహనాలు, 2 వేల కార్లు, ఇతర వాహనాలు నీరు చేరటం వల్ల పాడయ్యాయి. దాదాపు 26,545 టీవీలు, 31 వేలకు పైగా ఫ్రిజ్‌లు, 20 వేలకు పైగా వాషింగ్ మెషీన్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ రంగానికి ప్రాథమిక అంచనా ప్రకారం 5 వేల కోట్ల రూపాయల నష్టం జరిగింది. శనివారం సాయంత్రానికి వరద నష్టం అంచనా పూర్తవుతుంది. పరిహారం విషయమై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారు. బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ వాళ్లతో ముఖ్యమంత్రి సమీక్షించారు. 4,5 రోజుల్లో పూర్తి వివరాలు అందించాలని వారిని సీఎం చంద్రబాబు కోరినట్టు మంత్రి నారాయణ తెలిపారు.



### వరదనీటి తొలగింపు పనులు పరిశీలన

నగరంలో పలు చోట్ల జరుగుతున్న వరద నీటి పంపింగ్ (తొలగింపు) పనులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. కండ్రిక, జర్నలిస్టు కాలనీ, రాజీవ్ నగర్‌లో వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో పర్యటించారు. 64వ డివిజన్ స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్‌తో కలిసి బుడమేరులో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వరద నీరు బయటకు పంపింగ్ చేసేందుకు భారీ మోటార్లు ఏర్పాటు చేశామని, కొన్ని చోట్ల రోడ్లకు గండ్లు కొట్టి నీటిని బయటికి పంపించే ఏర్పాట్లు చేశామన్నారు. శుక్రవారం సాయంత్రానికి నగరంలో ఎక్కడా వరద నీరు లేకుండా పంపింగ్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. బుడమేరు ప్రవాహానికి ఆటంకాలు లేకుండా తాత్కాలిక చర్యలు మొదలు పెట్టామని, రెండు రోజుల్లో మొత్తం అన్ని ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి తీసుకొస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఎంఎస్ఎంఈలకు కొత్తఊపిరి!

## పారిశ్రామిక పార్కుల్లోకి రైతులు, డ్వాక్రాలు

గడచిన ఐదేళ్లల్లో.. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఎంఎస్ఎంఈలు కుదేలయ్యాయి. సూక్ష్మంగా చెప్పాలంటే.. వైసీపీ సర్కారు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల గొంతునొక్కింది. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఎంఎస్ఎంఈ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేసేదిశగా ఎన్డీయే సర్కారు సంకల్పించడం శుభపరిణామం. వాస్తవానికి ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు అనువైన, అవసరమైన మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో లేకపోలేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకూ అపారమైన అవకాశాలున్నాయి. అయినా.. ఈ రెండు విభాగాలను సమర్థంగా నడిపించడంలో గత వైసీపీ సర్కారు ప్రదర్శించిన నిర్లక్ష్యమే.. వీటిని సంక్షోభంలోకి నెట్టింది. ప్రధానంగా ప్రోత్సాహకాల కోసం ఎంఎస్ఎంఈలు ఎదురు చూడాల్సిన పరిస్థితి తీసుకొచ్చి.. పారిశ్రామిక ప్రగతిపైనే ఉక్కుపాదం మోపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సహించేందుకు కేంద్రం విడుదల చేసే నిధులను దారి మళ్లించడం.. ఎంఎస్ఎంఈలకు వైసీపీ చేసిన పెద్ద ద్రోహం. ప్రభుత్వ ఆదరణ కరవైన పరిస్థితిని గ్రహించిన చిరు వ్యాపారులు.. పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపలేదు. అప్పటికే ఆ రంగంలోవున్న వ్యాపారులు.. విద్యుత్ ఛార్జీల భారాలను భరించలేక పరిశ్రమలకు తాళాలు వేసుకున్నారు. ఎంఎస్ఎంఈల దుస్థితిని గ్రహించిన ఎన్డీఏ సర్కారు, ఇతోధిక ప్రోత్సాహకాలతో ఎంఎస్ఎంఈల బలోపేతానికి చర్యలు మొదలుపెట్టింది.

ఎంఎస్ఎంఈలకు కేంద్ర సాయంతో రూ.వెయ్యి కోట్ల నిధని కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో కేంద్ర సాయం రూ.900 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించనున్నట్లు గురువారం జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పరిశ్రమలను ఆకర్షించేందుకు అనుసరిస్తున్న పీ4 విధానంతోపాటు పారిశ్రామిక పార్కుల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునేందుకు రైతులను, డ్వాక్రా సంఘాలను కూడా భాగస్వాములు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'క్రెడిట్ గ్యారంటీ ఫండ్'



కింద అందే లబ్ధిని చిన్న పరిశ్రమలకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.100 కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం.. ఎంఎస్ఎంఈలకు కొత్త జవసత్వాలు నింపడమే. అంటే.. కేంద్రంనుంచి ఈ నిధికి అందే రూ.900 కోట్లు కలిపి.. మొత్తంగా వెయ్యికోట్ల నిధిని ఏర్పాటు చేయనున్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలివ్వడం.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిశ్రమలకు చేయూతనందించడానికి ఈ నిధి ఉపకరిస్తుందన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు యోచన.

### ఎంఎస్ఎంఈ పార్కుల విస్తృతిపైనా దృష్టి

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రధాన సమస్య భూమి. ఏపీఐఐసీ నిధులతో పార్కులను అభివృద్ధి చేయడం వల్ల వాటిలో భూముల ధరలు ఎక్కువ. చిరు వ్యాపారులు పరిశ్రమలు స్థాపనకు అదొక ఇబ్బంది. ఈ సమస్యను అధిగమించడానికి.. ప్రజా ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటును వేగవంతం చేస్తోంది. ఇప్పటికే పెండింగ్‌లోవున్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతగతిన పూర్తి చేయాలని.. గురువారం ఆ శాఖను సమీక్షించిన సీఎం చంద్రబాబు ఆదేశించడం అందులో భాగమే. ఎంఎస్ఎంఈ వాడలను ఆధునీకరించే చర్యలూ తీసుకుంటున్నారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అదీ.. కొత్త జిల్లాల ప్రాతిపదికన రంగాలవారీగా 50 పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలూ సిద్ధమయ్యాయి. అలాగే, కొత్త జిల్లా ప్రాతిపదికన జిల్లా పరిశ్రమల కేంద్రాల్నీ సాంకేతిక సాయంతో అభివృద్ధి చేస్తారు. జగన్‌రెడ్డి హయాంలోని చివరి ఆరు నెలల్లో.. 'ఎంఎస్ఎంఈ ఏపీ వన్' అంటూ సర్వే హడావుడికి తెరలేపాడు. ఆర్భాటమే తప్ప పూర్తి కాలేదు. అంతకుముందున్న పరిశ్రమల ఆధార్ సర్వేను సైతం గత వైసీపీ ప్రభుత్వం మధ్యలోనే వదిలేసింది. ఎంఎస్ఎంఈల వ్యవస్థను విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న కూటమి సర్కారు.. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చేవారికి ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉండేలా 'ఎంఎస్ఎంఈ వన్' యాప్‌ను అందుబాటులోకి తేనుంది. ఏదైనా పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందుతుంది? జిల్లాలో ఏతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశముంది? మార్కెటింగ్ సదుపాయాలేంటి? తదితర సమాచారమంతా ఔత్సాహికులు యాప్‌నుంచే తెలుసుకోవచ్చు

### ఎంఎస్ఎంఈల్లో రైతులకూ భాగస్వామ్యం

భూమివుండి ఏదోక చిన్న పరిశ్రమ స్థాపించాలనుకునే రైతన్నలే.. పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసుకునే సదుపాయాన్ని ఈసారి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఆ పార్కుల్లో రైతులతోపాటు ఇతర సూక్ష్మ వ్యాపారులూ వ్యాపారాలు చేసుకోవచ్చు. అలా పార్కులు నెలకొల్పాలనుకున్న రైతులకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందుతాయి. వీరితోపాటు డ్వాక్రా సంఘాలనూ పారిశ్రామిక పార్కులకు అనుసంధానించే ఆలోచన చేస్తోంది ప్రభుత్వం.

ప్రతిభ ఉండి పరిశ్రమలు పెట్టాలనుకునే డ్వాక్రా మహిళలకు అవకాశం ఇవ్వనుంది. దీంతో.. ఇంటివద్దనే వ్యాపారం చేసుకునేందుకు ఆస్కారముంటుంది. ఇంట్లోనే చిన్న వ్యాపారం పెట్టుకున్నా.. వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందుతాయి. ప్రతి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారులకు తోడ్పాటు అందించేందుకు ఉద్యమ్ సర్టిఫికెట్ వచ్చేలా చర్యలు తీసుకుంటోంది చంద్రబాబు ప్రభుత్వం. ఈ చర్యలు ఎంఎస్ఎంఈల విస్తృతికి దారితీస్తాయన్నది ప్రభుత్వ యోచన. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మళ్లీ మంచిరోజులు వస్తున్నట్టే!

- మణిశంకర్

## టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద

# వినాయకుడికి విశేష పూజలు



అమరావతి(చైతన్యరథం): వినాయక చవితి వేడుకల్లో భాగంగా బ్రహ్మాండ స్వరూపమైన లంబోదరుడికి మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ.. ఆది గణపతి దయతో అంతా శుభం జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. పాడి పంటలతో రైతులు, చేతుల నిండా పనులతో కార్మికులు, ఆనందంగా ఉండాలని.. రాష్ట్ర ప్రజలు సుఖంగా ఉండాలని.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి, యువనాయకుడు లోకేష్, కూటమి నేతల పాలనలో రాష్ట్రంలో పరిశ్రమల నిర్మాణం ఊపందుకొని.. అభివృద్ధిలో ఏపీ ముందుండాలని వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఏ.వీ రమణ, ధారపనేని నరేంద్రబాబు, బుచ్చిరాంప్రసాద్, బొద్దులూరి వెంకటేశ్వరావు, చంద్రారెడ్డి, చప్పిడి రాజశేఖర్, దామోదర్ రాజు, కుమార్ చౌదరి, పార్టీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నందిగం పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి

- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

అమరావతి: మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021లో జరిగిన దాడి కేసులో వైసీపీకి చెందిన బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసు కస్టడీకి అనుమతిస్తూ మంగళగిరి కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సురేష్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారించనున్నారు.

## గ్రామాల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం

- 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత



పెనుకొండ/రొద్దం(చైతన్యరథం): గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వం లక్ష్యమని, అధికారంలోకి వచ్చిన మూడు నెలలోనే పోలవరం, రాజధాని అమరావతి పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత. జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1 కోటి 25 లక్షలతో చేపట్టిన రొద్దం-కందుకూర్ల పల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవ ఆంధ్రప్రదేశ్ కింద పారిశుద్ధ్య మెరుగు కోసం మూడు ట్రాక్టర్లను మండలానికి కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామాల స్వరూపాన్ని మార్చాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే రాజధాని అమరావతితో పాటు ఏపీకి జీవనాడి అయినటువంటి పోలవరం పనుల వేగవంతానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. అదే సమయంలో గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నిధులు రాబడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు.

చైతన్యరథం

# దళితుల్లో కుల చిచ్చుకు
# జగన్‌రెడ్డి భారీ కుట్ర!

అధికార మదంతో ఐదేళ్ల పాటు విర్రవీగిన జగన్ రెడ్డి, వైసీపీ నేతలను 2024 సార్వత్రిక ఎన్నికల్లో చావు దెబ్బ కొట్టిన దళితుల మధ్య కులచిచ్చు రేపేందుకు భారీ కుట్రకు తెరతీశాడు. దళితులను విభజించి పాలించేందుకు మైండ్ గేమ్ మొదలుపెట్టాడు. చంద్రబాబును, తెలుగుదేశంపార్టీని దళితులకు బూచిగా చూపించి 2019 ఎన్నికల్లో పార్టీకి దూరం చేసి జగన్‌రెడ్డి అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. తన ఐదేళ్ల పాలనలో దళితులకు రిక్తహస్తం చూపించి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. జగన్‌రెడ్డి మోసకారి బుద్ధి, సంక్షేమ పథకాలతో విసిగెత్తి మోసపోయిన దళితులు చంద్రబాబుతో ఉంటేనే తమకు నిజమైన సంక్షేమం, అభివృద్ధి లభిస్తుందని 2024 ఎన్నికల ఫలితాలతో క్లారిటీ ఇచ్చారు. 151 సీట్లు ఉన్న తనను ఎవరూ ఏమీ చేయలేరని.. మరో 30 ఏళ్ల పాటు ఏపీలో పాతుకు పోవచ్చునని పగటి కలలు కన్నాడు జగన్‌రెడ్డి. ఆ అహంకారానికి ఓటుతో బుద్ధి చెప్పి చుక్కలు చూపించిన దళిత వర్గంపై జగన్‌రెడ్డి విపరీతమైన కక్ష పెంచుకున్నాడు. దళితులకు సంక్షేమం, అభివృద్ధి దక్కకూడదు.. వాళ్ల జీవితాలను సర్వనాశనం చేయాలని కంకణం కట్టుకున్నాడు. అందుకే నందిగం సురేష్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, వైసీపీ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్, ఊసరవెల్లి జూపూడి ప్రభాకర్ తదితరులతో దళితుల్లో ప్రభుత్వంపై భయం కల్పించేందుకు కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తున్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్ అరెస్టు అయ్యేలా చేసింది జగన్మోహన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి అని వైసీపీ నేతలే కోడై కూస్తున్నారు. నందిగం సురేష్ అరెస్టును అడ్డు పెట్టుకుని జగన్‌రెడ్డి దళితులను అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెడుతున్నారంటూ దళితుల్లో విద్వేషం రెచ్చగొట్టేందుకు, ప్రభుత్వంపై ద్వేష భావాన్ని కలిగించేందుకు ప్రయత్నించారు. తన రాజకీయ మనుగడ కోసం నందిగం సురేష్‌ను ఓ పావులా వాడుకుంటున్నాడు. ఇలాంటి దళిత ద్రోహి.. దళితులపై కపట ప్రేమ నటిస్తుంటే దీనిని వైసీపీ దళిత నేతలు సమర్థిస్తున్నారు. దళితులను ఊచకోత కోయించిన జగన్‌రెడ్డి తీరుపై వైసీపీలోని ఒక్క దళిత నేత కూడా నోరు మెదపలేదు అంటే వారికి అయనంటే ఎంత భయమో ఇట్టే అర్థమవుతుంది.



### బోట్ల ఘటనకు కుల, రాజకీయ రంగు

40 టన్నుల బరువైన భారీ బోట్లు మూడింటిని కట్ట కట్టి ప్రకాశం బ్యారేజీని గుద్దించి కూల్చడానికి జగన్‌రెడ్డి కుట్రకు ప్లాన్ చేశాడు. జగన్ వ్యక్తిగత సహాయకుడు తలశిల రఘురాం, వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌లకు సంబంధించిన బోట్లు బ్యారేజీని ఢీకొట్ట డంతో నిందితులను పోలీసులు విచారించి అరెస్టు చేశారు. ఓ ప్రాజెక్టును కుప్పకూల్చేందు కు ప్రయత్నించిన నిందితులపై పోలీసులు చర్యలు తీసుకుంటే దీనికి కూడా జగన్‌రెడ్డి రాజకీయం, కులం రంగు పులిమి తన వక్రబుద్ధిని నిరూపించుకున్నాడు. వరద ప్రవాహం లో బ్యారేజీ కిందుగా కొట్టుకుపోయిన బోట్ల యజమానులు కమ్మ కులానికి చెందిన వారని, అందుకే ప్రభుత్వం వారిని వదిలేసిందని జగన్, వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అరెస్టు అయిన వారు దళితులని, టీడీపీ ప్రభుత్వానికి దళితులంటే కడుపుమంట కాబట్టే అరెస్టు చేశారని తప్పుడు ప్రచారంతో దళితులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవానికి తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కమ్మ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. కానీ జగన్ దీనిని కులచిచ్చు రేపేందుకు కుట్ర చేసి దళితులను భయభ్రాంతులకు గురిచేయ దానికి వాడుకోవడం పట్ల దళితుల్లో ఒకింత అసహనం, అసహ్యం కలుగుతోంది.

### ఐదేళ్ల పాలనలో దళితులకు రిక్త హస్తమే

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా తన ఐదేళ్ల పాలనలో దళితులకు ఏం చేశాడు? అనే ప్రశ్న తలెత్తితే ఐదేళ్లలో మాకు రిక్తహస్తమే చూపించాడు అని దళితులు చెబుతున్నారు. చంద్రబా బును మించిన సంక్షేమం, అభివృద్ధి అందిస్తాడని ఆశపడిన దళితులకు నిరాశే మిగిలింది. చంద్రబాబు పాలనలో దళితుల అభివృద్ధి కోసం అమలు చేసిన 26 సంక్షేమ పథకాలను రద్దు చేసి దళితుల గొంతు కోశాడు.

### దళితుల స్వయం ఉపాధికి గండి

దళితులను స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి కల్పించే సంకల్పంతో చంద్ర బాబు 2014-19 మధ్య కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశారు. ఇందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 4 లక్షల మంది యువతకు సబ్సిడీ రుణాలు అందించా రు. అంతేగాకుండా దళిత రైతులకు ట్రాక్టర్లు, దళిత యువతకు ట్రక్కులతో సహా 7,500 పవర్ ఆటోలు, 273 ప్యాసింజర్ ఆటోలు, 660 డ్రైనేజీ క్లీనింగ్ వాహనాలు, 200 జేసీబీ లు, 100 ప్రొక్లెయినర్లు ఇచ్చారు. డ్రైవింగ్ లైసెన్సులు ఉన్న దళిత యువతకు రూ.20 లక్షల విలువ చేసే ఇన్నోవా కార్లు, ఇటియోస్ కార్లు 1,739 అందించారు. చంద్రబాబు 2014-19 మధ్య ఎస్సీ యువత కోసం రూ.4,450 కోట్లను సబ్సిడీ కోసం ఖర్చు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ పథకాలన్నీ రద్దు చేసి దళిత యువత, రైతులను మోసం చేశాడు. కేవలం నవరత్నాల పేరుతో డబ్బు వెదజల్లే బిస్కట్ పథకాలపై ఆధారపడేలా చేసి దళితులను దగా చేశాడు.

### ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10 వేల కోట్లు మింగిన అనకొండ

జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు చట్టాలు, కోర్టు తీర్పులు ఏవీ అడ్డుకావు అని గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు గమనించారు. జగన్ రెడ్డి అవలంభించిన మరో నిరంకుశ విధానం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించడం. దళితుల అభివృద్ధి కోసమే వాడాల్సిన ఆ నిధుల ను తన జేబులోకి మళ్లించుకుని ఉత్తిత్తి బటన్లు నొక్కి దళితులకు పంగనామాలు పెట్టాడు. తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10 వేల కోట్లు తన జేబులో వేసుకున్నా డు. ఐదేళ్లలో ఎస్సీ కాలనీల్లో ఒక్క కిలోమీటర్ కూడా సీసీ రోడ్లు వేసిన దిక్కు కూడా లేదు. చంద్రబాబు పాలనలో రూ.1,388 కోట్లతో 5,384 కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారు. వైసీపీ పాలనలో డ్రైనేజీల గురించి పట్టించుకున్న నాధుడే లేరు. వీధిలైట్లు పోయినా వేసే దిక్కులేని దుస్థితికి తెచ్చి అంధకారంలో నెట్టి దళితులకు ద్రోహం చేసిన దుర్మార్గుడు. 2014-19 మధ్యకాలంలో చంద్రబాబు హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.40,252 కోట్లు ఖర్చు చేశారు. జగన్‌రెడ్డి మాత్రం బడ్జెట్ పుస్తకాల్లో కేటాయింపులు ఘనంగా చూపిం చి ఖర్చు మాత్రం ఎవరికీ చూపించని పరిస్థితి.

### ఎస్సీ వర్గీకరణపై వర్గాల మధ్య చీలక తెచ్చే కుట్ర

ఎస్సీ వర్గీకరణ కోసం దళితులు మూడు దశాబ్దాలుగా ఎదురు చూశారు. దళితుల్లో అసమానతలు రూపు మాపి ఆ కేటగిరీలోని వారిని సమానంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే జగన్ రెడ్డి దీనిపైనా విషం కక్కాడు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అడ్డుపెట్టుకుని దళిత వర్గాల్లో చీలిక తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలనే ప్రయత్నానికి తెరలేపాడు. మాలలను రెచ్చగొట్టే విధం గా జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎస్సీ వర్గాల్లో అంతర్గత విబేధాలు సృష్టిం చి కులాల కుమ్ములాటలకు తెరలేపి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం తెచ్చేందుకు భారీ కుట్రకు పాల్పడుతున్నాడు.

### ఐదేళ్లలో 7 వేల మంది దళితులపై దాడులు, 192 హత్యలు

దళితులను పూర్తిగా అధఃపాతాళానికి తొక్కాలని చూసిన జగన్‌రెడ్డి ఆ వర్గం చేతనే ఛీకొట్టించుకున్నాడు. అధికారం ఉన్న ఐదేళ్లు వారిని చిన్నచూపు చూసి నేడు కపట ప్రేమ నటిస్తున్నాడు. దళిత యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా వేధించాడు. ఎయిడెడ్ విధానంలో అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకుని దళిత లెక్చ రర్లు, టీచర్ల జీవితాలతో చెలగాటమాడాడు. పోటీ పరీక్షలకు చంద్రబాబు పాలనలో దళిత యువతకు ఉచిత శిక్షణ ఇస్తే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వారిని ఎదగకుండా చేసేందుకు ఉచిత శిక్షణ కేంద్రాలకు మూత వేశాడు. దళిత రైతులకు బేడీలు వేసి వారిపై నే ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేశాడు. వైసీపీ నేతలు దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తే అలాంటి నేరస్తులను పెంచి పోషించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. తమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన దళితులపై ఐదేళ్ల పాలనలో 7 వేల మందిపై దాడులు జరిగాయి. 192 మంది దళితులు హతమయ్యారు.

దళితులపై అహంకారపూరితంగా, అన్యాయంగా, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన జగన్‌రెడ్డి.. వారి చేతిలోనే ఛీత్కారానికి గురై నేడు ఓటమిపాలు కావడంతో వారిని ఏదో రకంగా దెబ్బతీసి కక్ష తీర్చుకోవాలని చూస్తున్నాడు. అందుకే జగన్‌రెడ్డికి సంబంధించిన ఏ అన్యాయం, అక్రమాలు బయటకువచ్చినా వాటి నుంచి దృష్టి మళ్లించేం దుకు వెంటనే కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నాడు. ముఖ్యంగా దళితుల ఉనికిని అస్థిరపరిచేందుకు కంకణం కట్టుకున్నాడు. ఇలాంటి దళిత ద్రోహికి రానున్న కాలంలో దళితులే తగిన రీతిలో సమాధానం చెబుతారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు చూస్తున్న జగన్‌రెడ్డి, వైసీపీ నేతలపై క్రిమినల్ కేసులు పెట్టకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజాస్వామ్యాన్నే కూలదోసే ప్రమాదముంటుంది. కుల, మత రాజకీయాలతో రాష్ట్రంలో అల్లకల్లోల వాతావరణాన్ని సృష్టించడానికి జగన్ చేసే ప్రయత్నాలను ఎక్కడికక్కడ దళితులే తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- మునీంద్ర కొడాలి, పొలిటికల్ అనలిస్ట్**

# ఇసుక అక్రమ తవ్వకాలపై కేసులు నమోదు

- దర్యాప్తు సాగుతోందని సుప్రీంకోర్టుకు తెలిపిన ఏపీ ప్రభుత్వం
- గత ప్రభుత్వ తీరుపై ధర్మాసనం అసహనం

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్లో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో గత వైసీపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంపై హరిత ట్రిబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ... జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మైష్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలను లేవనెత్తింది. ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించిన షోకాజ్ నోటీసులు, ఎఫ్ఐఆర్‌లు అన్నీ ఈ ఏడాది జులై, ఆగస్టులోనే ఎందుకు ఉన్నాయని ప్రశ్నించింది. తాము ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా.. జులై, ఆగస్టు వరకు నోటీసులు జారీ చేయకపోవడం, కేసులు నమోదు చేయడంలో ఎందుకు తాత్సారం చేశారని అడిగింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాతే.. కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు మొదలు పెట్టినట్లు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ఇప్పటి వరకు 9 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమ మైనింగ్‌ను అరికట్టినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో తాజా నివేదికను నవంబర్ 14 లోపు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం మరోసారి ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 18న చేపట్టనున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.



గతంలో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో అన్ని రకాల ఉల్లంఘనలు జరిపారని జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో న్యాయవాది దండా నాగేంద్రకుమార్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో జేపీ వెంచర్స్‌కు హరిత ట్రిబ్యునల్ భారీ జరిమానా విధించింది. ట్రిబ్యునల్ ఆదేశాలను జేపీ పవర్ వెంచర్స్ సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జేపీ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణలో భాగంగానే రాష్ట్రంలో అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాల్సిందే అని గతంలో ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అక్రమాలపై తదుపరి చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది.

# మొక్కలు నాటకుండానే లక్షలు మింగారు

◆వైసీపీ నాయకుల వల్ల సామాన్య రైతులకు అన్యాయం జరిగింది

◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపాటు

◆ఉమ్మడి అనంతలో కూటమి ప్రభుత్వంలో తొలిసారి ఫారం పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం



రాప్తాడు (చైతన్యరథం): నీరు - చెట్టు పథకం కింద గత వైసీపీ ప్రభుత్వంలో చెట్లు నాటకుండానే వైసీపీ నాయకులు లక్షల రూపాయలు మింగేసారని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలిసారి ఫారం పాండ్స్ నిర్మాణానికి రాప్తాడు నియోజకవర్గంలో శ్రీకారం చుట్టారు. రాప్తాడు మండలం, హంపాపురం, గొందిరెడ్డిపల్లి, రామినేపల్లి పంచాయతీల పరిధిలో రైతులకు పెద్ద ఎత్తున ఫారం పాండ్స్ మంజూరయ్యాయి. డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం కింద రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు విలువ చేసే మిషన్ ఫారం పాండ్స్, చిన్న నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా హంపాపురంలో 1కోటి రూపాయలు, గొంగిరెడ్డిపల్లి గ్రామంలో 1కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టిన పనులకు పరిటాల సునీత భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికరైతులు, టీడిపి నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ గ్రామాలు అభివృద్ధి వైపు చూస్తున్నాయన్నారు. అలాగే రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. హంపాపురంలో కోటి రూపాయలు, గొంగిరెడ్డిపల్లి గ్రామంలో కోటి 20 లక్షలు, రామినేపల్లి గ్రామంలో 60 లక్షలతో ఫారం పాండ్స్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకపోగా.. నీరు చెట్టు పథకం కింద మొక్కలు నాటకుండానే లక్షల రూపాయలు బిల్లులు చేసుకున్నారని విమర్శలు చేశారు. వీటిపై అప్పట్లోనే తాము ఫిర్యాదులు చేశామని సునీత అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చే విధంగా ఫారం పాండ్స్ మంజూరు చేసిందని.. రైతులు తమ భూముల్లో నీటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. స్థలం వృథా అవుతుందని. ఇలాంటి నిర్మాణాలకు ముందుకు రాకపోతే భూగర్భ జలాల విషయంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని... కచ్చితంగా రైతులు వీటిని ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో మరిన్ని గ్రామాలకు నిధులు విడుదలవుతాయని.. పరిటాల సునీత అన్నారు.



# గౌడ కళ్యాణ మండపం పనులకు శ్రీకారం

◆పనులు ప్రారంభించిన అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్ర శేషు

ద్వారకా తిరుమల, చైతన్యరథం: ద్వారకా తిరుమలలో గౌడ కళ్యాణ మండపం నిర్మాణ పనులను ప్రారంభించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలతో ద్వారకా తిరుమలలో గీత కార్మికులకు గౌడ కళ్యాణ మండపం కోసం స్థలం కేటాయించారు. ఆ స్థలంలో జంగిల్ క్లియరెన్స్ పనులను శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అఖిల భారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్ర శేషు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ దాసరి శేషు మాట్లాడుతూ అడగగానే అర ఎకరా స్థలం కేటాయించిన ఎమ్మెల్యే వెంకటరాజుకు గౌడ సంఘీయిల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని దానికి కుల పెద్దలు, ప్రభుత్వం సహకారాన్ని ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బాలినా అంజిబాబు, కార్యదర్శి బోట్ల సాయి , తదితరులు పాల్గొన్నారు.



# కురుపాం ఎమ్మెల్యేని కలిసిన కొత్తూరు గ్రామస్తులు

కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గరుగుబిల్లి మండలం, కొత్తూరు గ్రామస్తులు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు. మా గ్రామానికి రహదారులు, స్మశాన వాటిక మంజూరు చేయాలని, అలాగే గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చెరువును పూడ్చిపెట్టి నిరుపేద దళితులకు ఇల్లు స్థలాలు కేటాయించాలని కోరారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సమ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వెల్వడంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేత

◆అందజేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

మైలవరం (చైతన్యరథం): మండలం వెల్వడం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన నిత్యవసర వస్తువుల కిట్లను అందజేశారు. అక్కడికి చేరుకున్న వరద బాధితులను పరామర్శించారు. ఎండలకు వరద బాధితులు ఇబ్బందులు పడకుండా పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. నష్టం అంచనాలు అధికారులు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులందరికీ ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం వెల్వడం గ్రామంలో జరుగుతున్న రహదారుల మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ అక్కల రామ్మోహనరావు, ఎన్డీయే మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు దర్శి మండల సర్పంచ్‌ల దాతృత్వం

◆అభినందించిన తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): నియోజకవర్గంలోని రాజకీయాలకితీతంగా పలువురు సర్పంచులు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మిని శుక్రవారం తన నివాసంలో కలిసి వరద బాధితులకు మేము సైతం అంటూ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మీ ద్వారా బెజవాడ వరద బాధితులకు అందే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయాలని ఈ సందర్భంగా సర్పంచులు కోరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... దాతృత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. దర్శి



అభివృద్ధి కూడా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు. వరద బారీన పడిన ప్రజలను రక్షించేందుకు ప్రజల జీవనం యధాస్థితికి తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన పడ్డ తపన, పడ్డ కష్టం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, మంత్రులు, శాసనసభ్యులు, టీడీపీ, బీజేపీ, జనసేన రాత్రనకా పగలనకా విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. కలిసి వరద బాధితులకు సాయం ప్రకటించిన సర్పంచ్ ల వివరాలు... జముకులదిన్నె సర్పంచ్ మద్రి సత్యన్నారాయణ రూ. 30 వేలు, కొత్తపల్లి సర్పంచ్ బట్టు రామయ్యాదవ్ రూ. 10 వేలు, బండి వెలిగండ్ల సర్పంచ్ కుమారుడు వర్నే కాశీ రూ. 10 వేలు, రాజంపల్లి సర్పంచ్ కుమారుడు వనం విజయ్ రూ. 10 వేలు, మారెడ్డిపల్లి సర్పంచ్ జడల పెద్దన్న రూ. 10 వేలు, వెంకటాచలం పల్లి సర్పంచ్ అంకాల శ్రీను రూ. 5 వేలు, బొట్లపాలెం సర్పంచ్ యలమంద రూ. 5 వేలు, వెంకటాపురం సర్పంచ్ ఆరేటి శ్రీను రూ. 5 వేలు, దేవవరం సర్పంచ్ కొర్నెలు రూ.5 వేలు, మరికొందరు సర్పంచ్ లు మరో పదివేలు విజయవాడ వరద బాధితులకు అందజేశారు.

# నీటి సంఘాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

◆సీఎం, డిప్యూటీ సీఎంలను తిట్టడానికే జగన్‌రెడ్డి ఏలూరు వెళ్లాడు

◆కలెక్టర్ ఆఫీస్‌లోనే ఉంటూ చంద్రబాబు పర్యవేక్షణ చేస్తూ తీసుకున్న చర్యలు ఆదర్శనీయం

◆టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

మైలవరం (చైతన్యరథం): రికార్డు స్థాయి భారీ వర్షాలు, వరదలు విజయవాడను అతలాకుతలం చేశాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం రెడ్డిగూడెం మండలంలోని నాగులూరు చెరువులకు పడ్డ గండ్లను పరిశీలించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ... ఒక ముప్పునుంచి తప్పించుకునే లోపే మరో ముప్పు .. ఇలా వర్షాలు.. వరదలు ఒకేసారి విరుచుకు పడటం వల్ల అన్ని ప్రాంతాలు, గ్రామాలు ముంపునకు గురికావడం బాధాకరమన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ నాయకులు చేసిన పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు బుడమేరు నీ ఇష్టం వచ్చినట్లు కబ్జా చేయడం వల్ల ఇంత జరిగిందని ఆరోపించారు. బుడమేరు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రజలు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ వారి నిర్లక్ష్యం కారణంగా ఈరోజు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని దేవినేని ఉమా మండిపడ్డారు. త్వరలో నీటి సంఘాల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో అందరూ కలసి మాట్లాడుకుని చెరువులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రజలు కష్టాల్లో ఉండి బాధలు పడుతుంటే చూసి రాక్షసానందం పొందే వ్యక్తి జగన్ అని.. అయితే కష్టా ల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండి వారిని అన్ని విధాలా ఆదుకుంటున్న ముఖ్య మంత్రి చంద్రబాబును చూసి జీర్ణించుకోలేక దూషించడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.



# ఏలేరు రిజర్వాయర్‌పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

◆ప్రకాశం బ్యారేజీని కూల్చి లక్షల మందిని చంపాలనుకున్నాడు

◆మండిపడ్డ టీడీపీ నేత వర్మ



పిఠాపురం (చైతన్యరథం): ఏలేరు వరదల గురించి ముందే తెలిసినా ప్రభుత్వం బాధితుల్ని అప్రమత్తం చేయలేదని, ఇది మరో మానవ తప్పిదం అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టీడీపీ నేత ఎస్.వీ.ఎస్.ఎన్ వర్మ మండిపడ్డారు. విజయవాడ వరదల విషయంలో జగన్ చేసిందేం టని ఆయన ప్రశ్నిం చారు. కృష్ణానదిలో బోట్లు వదిలి లక్షలాది మందిని చంపాలని చూశారని ఆరోపించారు. వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోని పర్యటించని జగన్... ఏదో తూతుమంత్రంగా పరామర్శ చేశారే తప్పా ఎక్కడా ప్రజల ఇబ్బందులపై దృష్టి పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరో రాసిన ఉత్తరాన్ని జగన్ చదివారని ఎద్దేవా చేశారు. ఏలేరు విషయంలో జగన్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని వర్మ మండిపడ్డారు. ఏలేరులో జగన్ ఆటలు సాగనివ్వబోమని వర్మ హెచ్చరించారు. శుక్రవారం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో వర్మ మీడియాతో మాట్లాడుతూ... ఏలేరు రిజర్వాయర్ పై మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. ప్రభుత్వ అప్రమత్తత వల్లే భారీ వరద వచ్చినా ప్రాణ, ఆస్తినష్టం జరగలేదని, 114 చోట్ల కట్ట బలహీనతలు గుర్తించి పటిష్టపరిచామన్నారు. క్యూసెక్కులకు-టీఎంసీలకు, వాగుకు-నదికి తేడా తెలియని వ్యక్తి జగన్... గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. జగన్ విధ్వంసానికి ఏలేరు రిజర్వాయర్ కూడా బలైందని మండిపడ్డారు. ఇన్ పుట్ సబ్సిడీపై జగన్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని, జగన్ తగ్గించిన ఇన్ ఫుడ్ సబ్సిడీని చంద్రబాబు పెంచారని తెలిపారు. గొల్లప్రోలులో పర్యటించిన జగన్... పేదలకు ఇచ్చిన సెంట్ పట్టా భూముల్లో పర్యటించే సాహసం చేయలేకపోయారని దుయ్యబట్టారు.

# పిల్లర్లతో సహా నేలమట్టం చేయాలి

◆మున్సిపల్ అధికారులను డిమాండ్ చేసిన సిరిపురపు శ్రీధర్ శర్మ



గుంటూరు (చైతన్యరథం): ప్రభుత్వాధికారులు చాలామంది తాము ఇంకా జగన్ ప్రభుత్వంలోనే పనిచేస్తున్నామనే భ్రమల్లో బతుకుతున్నారు. ఇంకా అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు. అలాంటి వారిపై ఎన్డీయే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ కోరారు. గతంలో జగన్ ప్రభుత్వం చేసిన తప్పుడు పనుల పట్ల ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మేయర్ కాసుల కోసం కక్కుర్తిపడి నగరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో బస్సు బే నిర్మాణాలకు భవాని యాడ్ ఏజెన్సీకి 33 ఏళ్ల పాటు మున్సిపల్ రోడ్లను లీజుల పేరుతో మేయర్ ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశాలలో ఈ బస్సు బేల పై తీర్మానాలను ఇప్పటికే రెండు పర్యాయాలు వ్యతిరేకించినా... అనుమతులు ఎలా ఇచ్చారని శ్రీధర్ అధికారులను ప్రశ్నించారు. బస్ బె ల పేరుతో నడిరోడ్లపై షాపులు నిర్మాణాలకి రోడ్డును ఆక్రమిస్తున్నారని, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కు కూతవేటు దూరంలో, గాంధీ పార్క్ ఎదురుగా నడి రోడ్డుని ఆక్రమించి అర్ధరాత్రి పూట నిర్మిస్తున్నారని అన్నారు. అక్రమ నిర్మాణ పనులు వెంటనే నిలుపుదల చేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక గత రెండు రోజులుగా పోరాటం చేస్తూనే ఉందని, దాని ఫలితమే కార్పొరేషన్ అధికారులు ఇప్పుడు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారని అన్నారు. ప్రస్తుతం అక్కడ ఇంకా పిల్లర్లు ఉన్నాయని వాటిని కూడా నేలమట్టం చేయాలని, లేదంటే మరోసారి ఈ విషయంపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నిరంతరం రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో బస్సు బే ల పేరుతో నడిరోడ్డుపైనే అక్రమ నిర్మాణం కారణంగా భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, దానివల్ల నిర్మాణ పనులు ఆపివేసి ఇప్పటివరకు నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయకపోతే అదే ప్రాంతంలో తాము ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమం చేపడుతామన్నారు.

# వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటాం

◆పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత భరోసా



విజయవాడ (చైతన్యరథం): గొల్లపూడి వరద ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గొల్లపూడి ఇన్ ఛార్జ్ గౌరు చరిత సాయిపురం కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరదలతో దెబ్బతిన్న పరిశ్రమల్లోని యంత్రాలను ఆమె పరిశీలించారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన పరిహారంపై నివేదిక రూపొందిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని పరిశ్రమల యాజమాన్యానికి హామీ ఇచ్చారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బుడమేరు ప్రధాన డ్రెయిన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

◆కేంద్ర బృందానికి వినతిపత్రం సమర్పించిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

విజయవాడ (చైతన్యరథం): కృష్ణా డెల్టా ఆయకట్టును, విజయవాడ పట్టణాన్ని బుడమేరు ప్రధాన డ్రెయిన్ వల్ల వరదలతో మునిగిపోకుండా కాపాడటానికి, బుడమేరు వాగుకోర్సు, బుడమేరు డైవర్షన్ ఛానల్ అభివృద్ధి చేయటానికి కేంద్రం నిధులు కేటాయించాలని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదలకు బుడమేరు ప్రధాన డ్రెయిన్ ఉప్పొంగి విజయవాడ పట్టణం, ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆహార, ఉద్యాన, వాణిజ్య పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి కేంద్ర హెూంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రమణ్యం నేతృత్వంలో కేంద్ర బృందం విజయవాడలోని ప్రకాశం బ్యారేజిని సందర్శించిన సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు బుడమేరు ప్రధాన డ్రెయిన్ అభివృద్ధికి కేంద్ర నిధులు కేటాయించాలని పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించారు.





# ఒంగోలు నగరాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

◆నగరపాలన సంస్థ కౌన్సిల్ సమావేశంలో పిలుపునిచ్చిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ఒంగోలు (చైతన్యరథం): నగరాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం తొలిసారిగా నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు ఎక్స్ అఫీసియో సభ్యులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన ఎక్స్ అఫీసియో సభ్యులకు మేయర్, కార్పొరేటర్లు పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎస్.ఎన్ పాడు శాసనసభ్యులు బిన్.విజయ్‌కుమార్, నగర మేయర్ తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర కిట్ల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): విజయవాడలో వరద బాధితులకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నిత్యావసర కిట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తన వంతు సహాయార్థం కోసం ఎమ్మెల్యే దస్తగిరి తన నియోజకవర్గం నుంచి బియ్యం, కందిపప్పు, నూనె, సబ్బులు దాదాపు 500 నిత్యావసర కిట్లను విజయవాడకు తీసుకెళ్లారు. విజయవాడలోని 45వ డివిజన పరిధిలో ఊర్మిళనగర్, జోజినగర్‌ల్లో వరద బాధితులకు నిత్యావసర కిట్లు అందజేశారు. ఆయన వెంట కోడుమూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు విక్రమ్, మౌలాలి, వినోద్ గౌడ్, స్థానిక నాయకులు రవణమ్మ, సత్యనారాయణ, సుభాని పాల్గొన్నారు.

## సింగ్‌నగర్‌లో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే బోండా పర్యటన

◆వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విజయవాడ, చైతన్యరథం: విజయవాడ సింగ్‌నగర్‌లో శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమాతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాలైన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విఘ్నేశ్‌రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. వరద ముంపులో ప్రజలను ఎలా రక్షించాలి, ఎలా సాయం అందించాలి, ఎలా ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నిద్రాహారాలు మాని ప్రభుత్వ యంత్రాంగంతో సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. భవిష్యత్తులో బుడమేరు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంగారు నాయుడు, మరక శ్రీనివాస్, ఎస్‌కె జాన్ వలి, ఎస్‌కె పర్వీన్, మహేష్, శ్రీహరి, రాంబాబు పాల్గొన్నారు.



# ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో జోక్యం చేసుకోవాలి

## ◆రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జూనియర్ వైద్యుల లేఖ




కోల్‌కతా: ఆర్జీ కర్ ఆస్పత్రి ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం విషయంలో న్యాయం కోరుతూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనలతో తలెత్తిన ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. దీనికి తెరదించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జూనియర్ వైద్యులు శుక్రవారం లేఖ రాశారు.

నేర తీవ్రత, దానిని కప్పిపుచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలు, పని ప్రాంతాల్లో భయాలు నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో యావద్దేశం నిష్పాక్షికమైన సత్వర విచారణను కోరుతోందని వైద్యులు తమ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. ప్రజలు సమష్టిగా తమ భావోద్వేగాలను వెల్లడించేందుకు, బాధితురాలికి సంఘీభావం తెలిపేందుకు, న్యాయం కోరుతూ ఆగస్టు 15వ తేదీన నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో సైతం క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారని వివరించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొందరు అల్లరిమూక ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలోకి చొరబడి క్యాంపస్‌పై దాడి చేసి ఎమర్జెన్సీ వార్డును ధ్వంసం చేశారని, ఘటన జరిగిన ప్రాంతంలో సాక్ష్యాలు తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందని, ఇంత జరుగుతున్నా పోలీసులు మౌన ప్రేక్షకుల్లా చూస్తుండిపోయారని, గూండాల భయానికి వైద్యులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని పరుగులు పెట్టారని రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

"ఇలాంటి భయానక, నమ్మకం కోల్పోయిన, నిస్సహాయ స్థితిలో జూనియర్ వైద్యులు గత్యంతరం లేని పరిస్థితిలో ఆసుపత్రి ఆవరణలో పనులకు దూరంగా ఉన్నారు. ఇందుకు ప్రతిగా పౌరులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. అభయ క్లినిక్స్ పేరుతో పబ్లిక్ గ్రౌండ్స్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ వైద్యశిబిరాలను డబ్ల్యూబీజేడీఎఫ్ నిర్వహిస్తోంది. ఉచితంగా హెల్త్ కేర్ సేవలను కొనసాగిస్తోంది. న్యాయం-వైద్యం సమ్మెకు వెళ్లకూడదంటూ భారత ప్రధాన న్యాయమూర్తి మాటలను స్ఫూర్తిగా తీసుకుని ఎన్ని అవరోధాలు ఎదురైనా విధి నిర్వహణను వైద్యులు కొనసాగిస్తున్నారు" అని ఆ లేఖలో జూనియర్ వైద్యులు పేర్కొన్నారు.

ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రయినీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో దర్యాప్తునకు సంబంధించిన తాజా నివేదికను సెప్టెంబర్ 17వ తేదీన తమకు సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. ఆర్జీ కర్ ఆసుపత్రి వద్ద నియమించిన మూడు సీఐఎస్ఎఫ్ కంపెనీలకు వసతి కల్పించాలని కూడా పశ్చిమబెంగాల్ హోం శాఖ సీనియర్ అధికారులు, సీనియర్ సీఐఎస్ఎఫ్ అధికారిని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.



# స్మగ్లింగ్ రాకెట్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

## ◆24 బ్యాంక్ ఖాతాల నుండి రూ.7 కోట్లు సీజ్

మొహాలీ: పంజాబ్ పోలీసు శాఖకు చెందిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శిషాన్ మిట్టల్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. డ్రగ్ స్మగ్లర్లతో కలిసి ఆయన దందాలకు పాల్పడినట్లు తేల్చారు. మొహాలీలో ఆయనను అరెస్టు చేసినట్లు పోలీసు ప్రతినిధి ఒకరు తెలిపారు. డ్రగ్ స్మగ్లింగ్ ఆపరేషన్‌కు ఇన్‌స్పెక్టర్ సహకరించినట్లు పోలీసులు తమ విచారణలో కనుగొన్నారు. ఆ కేసులో ఇటీవల పలుమార్లు ఆయనను విచారించారు. ఫార్మసీ, మెడికల్ షాపులకు ఆయన అక్రమంగా డ్రగ్స్ అమ్మినట్లు తేల్చారు. డ్రగ్స్ దందా ద్వారా వచ్చిన డబ్బును మనీల్యాండరింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. జైలులో ఉన్న డ్రగ్ స్మగ్లర్లతో నిందితుడు చేతులు కలిపి, బయట ఉన్న డ్రగ్ నెట్‌వర్క్‌తో అక్రమ వ్యాపారం చేసినట్లు తేలింది. ఈ కేసులో 24 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసి వాటి నుంచి 7.09 కోట్ల రూపాయలను సీజ్ చేశారు.

నార్కోటిక్స్ పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని కూడా రికవరీ చేశారు. జిరాక్‌పూర్, దాబ్‌వాలీలో ఉన్న రెండున్నర కోట్ల రియల్ ఎస్టేట్ వెంచర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# పోర్ట్‌బ్లెయిర్ పేరు మార్పు

## ◆ఇక నుంచి శ్రీ విజయపురం

## ◆అమిత్‌షా వెల్లడి

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని నగరమైన పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చింది. పురాతన శ్రీ విజయ సామ్రాజ్యం స్ఫూర్తి, ఆ ప్రాంతంతో ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలకు గౌరవం కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వలస పాలకుల ముద్ర నుంచి దేశానికి విముక్తి కల్పించాలనే ప్రధాన నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్ పేరును 'శ్రీ విజయం పురం'గా మారుస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకున్నామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.



అండమాన్ నికోబార్ దీవులకు మన స్వాతంత్ర్య పోరాటంలో, చరిత్రలో సుస్థిర స్థానం ఉందని, ఒకప్పుడు చోళ సామ్రాజ్యం 'నావికా స్థావరం' (నేవల్ బేస్)గా ఈ ఐలాండ్ ప్రాంతం సేవలందించిందని, ఈరోజు మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆకాంక్షలకు అనుగుణంగా కీలక స్థావరంగా నిలిచిందని అమిత్‌షా అభివర్ణించారు. మన త్రివర్ణ పతాకాన్ని తొలుత ఇక్కడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎగురవేశారని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీర సావర్కర్ వంటి పలువురు యోధులు ఇక్కడి జైలులో ఉన్నారని అమిత్‌షా గుర్తు చేశారు.

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

## ◆షరతులతో బెయిల్ మంజూరు

## ◆ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణుల్లో ఆనందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ఎట్టకేలకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఆరు నెలల అనంతరం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 10 లక్షల పూచీకత్తు సమర్పించి ఇద్దరి ష్యూరిటీ సంతకాలు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయాల్లో పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లువిరిసింది. పార్టీ నేతల నుంచి కార్యకర్తల వరకు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. షేక్ హ్యాండ్లు ఇచ్చి పుచ్చుకున్నారు. మిఠాయిలు సైతం ఒకరినొకరు తినిపించుకున్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్న వార్త తెలియగానే ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, విద్యా శాఖ మంత్రి అతిషిలు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఇక ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు బెయిలు మంజూరు చేయడంపై ఆమ్ ఆద్మీ పార్టీ సత్యమేవ జయతే అంటూ ఎక్స్ వేదికగా స్పందించింది. హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తాము సిద్ధమవుతామని స్పష్టం చేసింది. అలాగే కేజ్రీవాల్ బెయిల్‌పై విడుదల కావడంపై ఆప్ పార్టీలోని అగ్రనేతలు సైతం ఎక్స్ వేదికగా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా.. సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఆ పార్టీ రాజ్యసభ మరో సభ్యుడు హరిభజన్ సింగ్ సైతం.. ప్రజలకు సేవ చేసేందుకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అంకితమవుతారన్నారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ఈ ఏడాది మార్చి 21న సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ఆయనను తిహార్ జైలుకు తరలించింది. బెయిల్ కోసం పలుమార్లు ఆయన కోర్టులను ఆశ్రయించినా ఊరట మాత్రం లభించలేదు. ఇక సార్వత్రిక ఎన్నికల వేళ.. ఎన్నికల ప్రచారం కోసం బెయిల్ మంజూరు చేయాలంటూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో ఆయనకు నిర్ణీత గడువుతో బెయిల్ మంజూరు చేసింది. సార్వత్రిక ఎన్నికల తుది దశ పోలింగ్ తేదీ జూన్ 2వ తేదీతో ముగియడంతో.. అదే రోజు ఆయన తిరిగి తిహార్ జైలుకు వెళ్లి లొంగిపోయారు. అనంతరం మళ్లీ ఆయన వివిధ సందర్భాల్లో బెయిల్ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినా బెయిల్ లభించలేదు. ఆరు నెలల అనంతరం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.



# చైనా సైబర్ క్రిమినల్స్ గుట్టు రట్టు

హైదరాబాద్ : నిరుద్యోగాన్ని ఆసరాగా తీసుకుని సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ సారి కంబోడియా కేంద్రంగా నడుస్తున్న సైబర్ నేరగాళ్ల గుట్టు రట్టు చేశారు తెలంగాణ పోలీసులు. ముంబయికి చెందిన ప్రియాంక శివకుమార్ అనే ఏజెంట్‌ను శక్రవారం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్ట్ చేసింది. ఏజెంట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిరుద్యోగ యువతే లక్ష్యంగా మంచి ఉద్యోగం, ఆకర్షణీయమైన వేతనం అంటూ ఏజెంట్ ప్రకటనలు ఇచ్చేది. అలా ఒక్కో బాధితుడి నుంచి రూ.30 వేలు వసూలు చేస్తున్నది. అలాగే బాధితులను కంబోడియాకు పంపేందుకు వీసాలు కూడా సిద్ధం చేసుకుంది. అయితే చైనాకు చెందిన ఓ సైబర్ క్రైమ్ కంపెనీ ఆమెను ఏజెంట్‌గా రిక్రూట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రియాంక.. ఇక్కడి యువతను కంబోడియాకు పంపి సొమ్ము చేసుకునేది. ఒక్కో నియామకానికి ప్రియాంకకు నేరగాళ్లు 500 డాలర్లు చెల్లిస్తున్నారు. అలా భారత్ నుంచి వెళ్తున్న వారిని సైబర్ క్రిమినల్స్‌గా మార్చి కేటుగాళ్లు.. అమాయకుల నుంచి కోట్ల రూపాయలు కాజేస్తున్నారు.



ప్రియాంక మోసాన్ని గుర్తించిన కొందరు కంబోడియాకు వెళ్లిన 3 రోజులకే స్వదేశానికి తిరిగి పంపాలని వేడుకుంటున్నారు. చెప్పిన పని చేయకుంటే బాధితులను మానసికంగా హింసిస్తున్నట్లు తెలుస్తోంది. బాధితుల్లో కొందరు నిందితుల చెర నుంచి తప్పించుకున్నారు. ఉద్యోగం పేరుతో సైబర్ నేరం చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. నెలల పాటు వేధింపులకు పాల్పడిన తర్వాత తిరిగి తమ నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వాపోయారు. బిట్ కాయిన్ల రూపంలో డబ్బులు చెల్లించాలని చిత్ర హింసలకు గురిచేసినట్లు చెప్పారు. ఇలా.. సైబర్ నేరగాళ్ల డబ్బు ఆశ చూపి ఎంతోమందిని మోసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. మంచి జీవితం, విదేశాల్లో ఉద్యోగం అంటూ చేసే ప్రకటనలను నమ్మకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# పెన్షనర్లకు ఇంటి వద్దే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

న్యూఢిల్లీ : ప్రతి నెల పెన్షన్ అందుకునే పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను వారి ఇంటి వద్దే అందివ్వాలని పోస్టల్ శాఖ నిర్ణయించింది. అందుకోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ పేరిట డీఎల్‌సీ 3.0 ప్రచారాన్ని చేపట్టింది. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీ నుంచి 30 తేదీ వరకు అంటే మాసం రోజుల పాటు పెన్షనర్ల ఇంటి వద్దే వారికి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ అందజేయాలని నిర్ణయించింది.

దేశంలోని అన్ని పెద్ద నగరాలతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పోస్టల్ శాఖ భావిస్తుంది. ఈ అంశంపై గురువారం పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు న్యూఢిల్లీలో సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ అందించే ఈ కార్యక్రమాన్ని భారీఎత్తున ప్రచారం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో ఉన్నతాధికారులు నిర్ణయించారు. అందుకోసం బ్యానర్లు, సోషల్ మీడియా, ఎస్ఎమ్ఎస్, షార్ట్ వీడియోల ద్వారా పెన్షనర్లకు చేరేలా ప్రచారం నిర్వహించాలన్నారు. అందుకు సంబంధించిన సాంకేతిక సహాయత ఉదయ్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందిస్తుందని తెలిపారు. గతేడాది అంటే.. 2023లో సైతం పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ 2.0 పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దేశంలోని 100 నగరాల్లో 1.45 కోట్ల మంది పెన్షనర్లు.. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ అందించినట్లు పోస్టల్ శాఖ ఈ సందర్భంగా వివరించింది. పెన్షనర్లలో డిజిటల్ ఎంపావర్మెంట్ పెంపొందించడంతో పాటు జీవన సౌలభ్యాన్ని గణనీయంగా మెరుగు పరచడం కోసం ఈ తరహా విధానాన్ని తీసుకు వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.